పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)
MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

నుండి
శ్రీ.పి. చిన్న తాతయ్య,
మిషన్ డైరెక్టర్,
గుంటూరు, ఆంధ్రప్రదేశ్.

వరకు
అందరు జిల్లా పథక సంచాలకులకు
GVMC PD మరియు VMC PO
ఆంధ్రప్రదేశ్.

**ఆర్.సి.నే 2096/ ఏ.పి.మెప్మా/ డి/2016-17. తేది,. 04-10- 2017.**

విషయము: మెప్మా- పట్టణ ప్రాంతాలలో ప్రతి 35 కుటుంబాలకు ఒక point person (సంక్షేమ మిత్ర) ను ఎంపిక గురించి.

సూచిక: గవర్నింగ్ కౌన్సిలింగ్ సమావేశము.

****

మెప్మా గవర్నింగ్ కౌన్సిల్ సమావేశము నందు గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాల మేరకు పట్టణ పేదరిక నిర్మూలన పథకం ( మెప్మా) లో ప్రభుత్వం అమలు చేయుచున్న సంక్షేమ కార్యక్రమాలు మరియు ప్రభుత్వ విధానాలు అర్హులైన ప్రతికుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలనే వుద్దేశంతో మెప్మా లో ఉన్న సంఘాల నుండి ప్రతి 35 కుటుంబాలకు ఒక point person ( సంక్షేమ మిత్ర) ను ఎంపిక చేయవలెనని ఆదేశించియున్నారు. సదరు ఆదేశాల మేరకు ప్రతి 35 కుటుంబాలకు 1 పాయింట్ పర్ న్స్ (సంక్షేమ మిత్ర ) ను ఎంపిక చేయుటకు నిర్ణయించడమైనది.

జిల్లా లో ఉన్న అన్ని పట్టణ ప్రాంతాల లో ప్రతి 35 కుటుంబాలకు ఒక సంక్షేమ మిత్ర ను ఎంపిక చెయ్యవలెను. మీరు ఈ సంక్షేమ మిత్ర ను ఎంపిక చేస్తున్న సమయంలో టెక్నికల్ పరంగా ప్రతి పట్టణం నకు ఒక కోడ్ ను, అలాగే ఆ పట్టణంలోని వార్డుకు ఒక కోడ్ ను, విధికి ఒక కోడ్ ను,35 కుటుంబలకు ( క్లస్టర్ ) కోడ్ ను ఇవ్వటం జరుగుతుంది. దాని ఆధారంగా క్లస్టర్ సమాచారం ను, సంక్షేమ మిత్ర సమాచారం ను అన్ లైన్ పొందు పరచవలెను.

ఉదా:- 1.పట్టణం లో ఉన్న ప్రతి కుటుంబాన్ని జియో ట్యాగింగ్ చెయ్యాలి.
2.ప్రతి 35 కుటుంబాలను ఒక క్లస్టర్ ఏర్పాటు చేయుట.
3.ప్రతి క్లస్టర్ కు ఒక చురుకైన సంక్షేమ మిత్ర ను ఎంపిక చెయ్యవలెను.
4.ఒకక్లస్టర్ నందు SHGs లేకుంటే అక్కడ దగ్గరలో ఉన్న SHG లోని చురుకైన సంక్షేమ మిత్ర ను ఎంపిక చెయ్యవలెను.

ఈ ఎంపికచేయబడు సంక్షేమ మిత్ర సంఘ సభ్యురాలై, సేవా దృక్పథం కలిగివుండాలి, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ తనకు కేటాయించిన 35 కుటుంబాలకు నమ్మకమైన మిత్రురాలిగా, ఉండాలి. వారికి ప్రతి పనిలో సహాయకారిగా ఉండవలెను. ఈ ఎంపిక పక్రియ 25-10-2017 లోపు పూర్తి చెయ్యవలయును. అలాగే పట్టణాల వారిగా సంఘ మిత్ర / సంక్షేమ మిత్ర ఎంపిక ప్రణాలిక ను ( Action Plan ) 5 అక్టోబర్ -17 వ తేది లోపులగా మెప్మా ప్రధాన కార్యాలయము నకు పంపాలి. వాటి ఆధారంగా జిల్లా ఇన్చార్జీలు, మీరు సంక్షేమ మిత్ర ను ఎంపిక చేబడుచున్న సమయంలో వారు జిల్లాకు వచ్చి ఆ కార్యక్రమాంలో పాల్గోన్దురు.

**సంక్షేమ మిత్ర ( Point person) ఎంపిక కు అర్హతలు:-**

1. పొదుపు సంఘంలో సభ్యురాలై ఉండాలి.
2. నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి
3. చదవటం, వ్రాయట తెలిసి ఉండాలి.
4. 30 సం. పై నుండి 50 సం,, లోబడి ఉండాలి.
5. ప్రభుత్వం చేపట్టిన అన్ని కార్యక్రమాల పై అవగాహన కలిగి ఉండాలి, ఆ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకుని వెళ్ళే విషయం పై పరిజ్ఞానం కలిగి ఉండాలి.
6. ప్రభుత్వం పట్ల, ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల సానుకూల దృక్పథం కలిగి ఉండాలి.
7. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి గా పని చేయుటకు సిద్ధంగా ఉండాలి.
8. ప్రభుత్వం/ ప్రాజెక్టు ఇచ్చే శిక్షణా కార్యక్రమాలకు తప్పకుండా హాజ ర వ్వాలి.
9. చొరవ,ఓర్పు, మరియు సహనంతో, నీతి, నిజాయితీ తో, అంకిత భావం, సేవా భావంతో ప్రతిఫలాపేక్ష లేకుండా పారదర్శకతతో పనిచేయ గలిగినవారై ఉండాలి.
10. తనకు కేటాయించిన 35 కుటుంబాల యొక్క పరిస్తితులను అర్ధం చేసుకోగలిగినవారై వుండాలి.

**సంక్షేమ మిత్ర (Point person ) ఎంపిక విధానం:-**

- సంఘ సభ్యుల సమావేశాలలో నే సంక్షేమ మిత్ర Point person ను ఎంపికచెయ్యాలి.
- కమ్యూనిటి ఆర్గనైజేర్ తన పరిధిలోని 7 (SHGs) సంఘ సభ్యులను ఒక గ్రూపు గా సమావేశామును ఏర్పాటు చేసి 1:2 లెక్కన నలుగురు Point person లను ఎంపిక చేసి, మరియు విధి విధానాలతో తీర్మానం చేయించాలి.ఒక రోజుకు మూడు సమావేశాలు మాత్రమే చెయ్యవలెను.అనగా ఒకొక్క సమావేశానికి 7సంఘాల లెక్కన రోజుకు 21 సంఘాలు పూర్తి చెయ్యవలెను. ప్రతి గ్రూపు సమావేశము కనీసం 3 గంటలు చర్చించి తరువాత పేర్లను నిర్ణయించాలి.

- 7 సంఘాలను ఒక చోట సమావేశ పరిచినప్పుడు 4 గురు సంఘ మిత్రలను 1:2 ఎంపిక చేసే క్రమంలో వీలైనంత వరకు 4 సంఘాల నుంచి ఒకొక్కరి ప్రకారం 4 గురిని ఎంపిక చెయ్యవచ్చు. ఒక వేళ సరియైన వ్యక్తి కొన్నిసంఘాలలో లేనప్పడు. ఒకే సంఘం నుండి 2 లేక 3 ని కూడ ఎంపిక చెయ్యవచ్చును.ఎంపిక చేసేటప్పుడు నిజాయితీ,వాక్ చాతుర్యం ఆ ప్రాంతంలో సామాజికవర్గం లాంటి అంశాలను ప్రాతిపదికచేసుకోవలెను.
- ఈ యొక్క సంఘ మిత్ర ఎంపిక పూర్తిగా సి.ఓ. అద్వర్యంలో జరగవలెను.
- పట్టణ ప్రాంతంలో పనిచేస్తున్నటి.యమ్.సి.లు రోజుకు కనిసం 5 ఎంపిక సమావేశాలకు హాజరై పర్యవేక్షణ చెయ్యవలెను.
- ప్రాజెక్టు డైరెక్టర్ ప్రతి రోజు వీలైనన్నిఎంపిక సమావేశాలకు హాజరై జియో ట్యాగింగ్ ద్వారా తెలియపరచాలి.
- ప్రతి డి,యమ్.సి., ఎ. డి,యమ్.సి. లు కనిసం ప్రతి రోజు 5 సమావేశాలకు హాజరై పర్యవేక్షణ చెయ్యాలి.
- ఆ తీర్మానాలను SLF మరియు TLF లకు పంపి  సంబంధిత సమచారంను ఆన్ లైన్ లో పొందుపరచవలెను.
- Point person ల ఎంపిక ప్రాజెక్టు డైరెక్టర్స్, టి. ఇ. మరియు టి.యం.సి. ల పర్యవేక్షణలో జరగవలెను.

**<u>విధులు – భాధ్యతలు:-</u>**

1. ప్రతి కుటుంబం యొక్క సమగ్ర సమాచారమును సేకరించుకోవలెను.
2. ప్రభుత్వం ద్వారా అమలగుచున్న ఆన్ని కార్యక్రమాల వివరాలను ప్రతి కుటుంబం కు చేరే విధంగా చూడాలి.
3. సంక్షేమ పథకాలను అర్హత గల ప్రతి కుటుంబానికి అందేలా చూడాలి.
4. సంఘ సభ్యులకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను గుర్తించి, వాటిని ఇప్పించాలి. ప్రతి సంక్షేమ పథకానికి  సంబధించిన దరఖాస్తులు ఆమె వద్ద వుంచాలి.
5. పట్టణ స్థాయి సమచార కిట్ ను పాయింట్ పర్సన్ వద్ద వుంచాలి.

**<u>అనర్హతలు:-</u>**

- ఎంపికైన పాయింట్ పర్సన్ (సంక్షేమ మిత్ర ) ప్రభుత్వ చేపట్టుచున్న సంక్షేమ కార్యక్రమాల పై వ్యతిరే భావం కలిగివుం డేవారు
- ప్రజల వద్దకు సంక్షేమ కార్యక్రమాలను చేర్చలేని వారు.
- అర్థిక లావాదేవీలను దుర్వినియోగ పరిచేవారు.

**సంక్షేమ మిత్ర  (Point person ) ఎంపిక సమావేశంలో చర్చించ వలసిన అంశాలు:-**

- SHG మెంబర్స్ డేటా ప్యూరిఫికేషన్
- నాయకత్వపు మార్పుపై అవగాహనా కల్పించడం
- ఉన్నత చదువుల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, పై చదువులు చదివే విదంగా ప్రోత్సహించాలి
- అర్బన్ హార్టీ కల్చర్ పై అవగాహనా కల్పించడం
- ప్రతి 35 కుటుంబాలను ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేసి, పట్టణంలోని క్లస్టర్స్ అన్నింటిని  జియో ట్యాగింగ్ చెయ్యాలి
- సంక్షేమ **మిత్ర  (Point person ) ఎంపిక సమావేశం** జరుగుతున్నప్పుడు డాక్యుమెంటేషన్ కొరకు ప్రతి సమావేశానికి 3 HD క్వాలిటీ ఫోటోలను / వీడియోలను తప్పని సరిగా తియ్యాలి మరియు పేపర్ క్లిప్పింగ్ లను  media@apmepma.gov.in కు పంపవలెను.
- ఎంపికైన సంక్షేమ **మిత్ర  వివరాలను మెప్మా వెబ్ సైట్ నందు పొందుపరచాలి**

కావున పథక సంచాలకులు అందరు ఈ విశిష్ట కార్యక్రముపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సంక్షేమ మిత్ర ఎంపికను సజావుగా జరుగుటకు అన్ని చర్యలు తీసుకో గలరని ఆదేశించడమైనది.

సం/- పి. చిన్న తాతయ్య
మిషన్  డైరెక్టర్, మెప్మా.